గుడుంబా స్థావరాలపై దాడులు

- 131 లీటర్ల గుడుంబా స్వాధీనం
- 6,300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం
- 17 మందిపై కేసు నమోదు



గుడుంబా స్థావరాలపై సంయుక్తంగా దాడులు నిర్వహిస్తున్న ఆయా శాఖల పోలీస్ అధికారులు

మరిపెడ రూరల్: మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ, చిన్నగూడూరు మండలాల్లోని గుడుంబా స్థావరాలపై స్టేట్ టాస్క్‌ఫోర్స్ హైదరాబాద్, ఎన్ ఫోర్స్‌మెంట్ వరంగల్, జిల్లా టాస్క్‌ఫోర్స్ మహబూబాబాద్, తొర్రూర్ ఎక్సైజ్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో సంయుక్తంగా శుక్రవారం దాడులు నిర్వహించారు. మరిపెడ మండలంలోని జెండాల్ తండా, దారావత్‌తండా, ఉల్లెపల్లి, బొత్తలతండా, వాల్యతండా, గుండెపుడి, జర్పులతండా అదేవిధంగా చిన్నగూడూరు మండలం తుమ్మలచెరువుతండా, మంగోరిగూడెం, దూమ్యాతండాల్లో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి 131 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకుని, 6,300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. 280కిలోల నల్లబెల్లంతో పాటు 35కిలోల పటికను స్వాధీనపచ్చుకున్నారు. గుడుంబాతో సంబంధం ఉన్న 17 మందిపై కేసులు నమోదు చేసి 9మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇందులో 7గురిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో 20 మందికి పైగా ఆయా శాఖలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.50వేల జరిమానా



ఆదిలక్ష్మి చెల్లించిన చలానాతో ఎక్సైజ్ ఎస్సైలు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని మూడు కొట్ల సెంటర్ నివాసి బొమ్మగాని ఆదిలక్ష్మి బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించగా ఆమెకు తహసీల్దార్ రూ.50వేలు జరిమానా విధించారని ఎక్సైజ్ సీఐ చిరంజీవి శుక్రవారం తెలిపారు. ఫిబ్రవరిలో నిషేధిత గుడుంబా అమ్ముతూ ఆదిలక్ష్మి పట్టుబడగా కేసు నమోదు చేశారు. మళ్లీ అలాంటి నేరం చేయకుండా సత్ప్రవర్తన కలిగి ఉండేందుకుగాను బైండోవర్ చేశామన్నారు. అయినప్పటికీ గురువారం గుడుంబా విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకుని తహసీల్దార్ ఎదుట హాజరుపర్చగా ఆమెకు జరిమానా విధించారని తెలిపారు. ఆ మొత్తాన్ని ఆమె చలానా ద్వారా చెల్లించగా ప్రభుత్వ ఖజానాలో జమ చేశామన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు మౌనిక, రవికుమార్, అశోక్ పాల్గొన్నారు.

తక్కువ ధర బియ్యం పేరుతో మోసం



నాసిరకం బియ్యం బస్తాలతో బాధితులు

గార్ల: మార్కెట్‌లో ఉన్న రేటుకు తక్కువ ధరకు బియ్యం ఇస్తామని చెప్పి కొందరు వ్యక్తులు నాసిరకం బియ్యం ఇచ్చి మోసగించిన ఘటన శుక్రవారం గార్ల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని తహసీల్దార్, వడ్డెర, ఎరుకల, బెస్త బజార్లకు వాహనంపై కొందరు వ్యక్తులు బియ్యం సంచులతో వచ్చారు. మార్కెట్లో క్వింటా రూ.7వేలకు లభ్యమవుతున్న జైశ్రీరాం, హెచ్‌ఎంటీ రకాల బియ్యం చూపించి క్వింటా రూ.5వేలకే ఇస్తామని చెప్పారు. వారి మాటలను నమ్మిన దువ్వ సుజాత, దరిపల్లి వాణి తదితరులు బియ్యం బస్తాలను కొనుగోలు చేశారు. ఆ తరువాత బియ్యం బస్తాలను విప్పి చూడగా నాసిరకంగా ఉండడతో మోసపోయామని గ్రహించారు.

సీఎం సభకు భారీ బందోబస్తు



బందోబస్తు పర్యవేక్షిస్తున్న ఐజీ రంగనాథ్, ఎస్పీ

మహబూబాబాద్ రూరల్: జన జాతర బహిరంగ సభకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. తెలంగాణ మల్టీ జోన్–1 ఐజీ రంగనాథ్ పర్యవేక్షణలో మానుకోట ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆధ్వర్యంలో ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుంచి పోలీసు అధికారులు, సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహించారు. ఇంటెలిజెన్స్ ఎస్పీ భాస్కర్, ఐ ఎస్ డబ్ల్యూ అధికారి వాసుదేవరెడ్డి, డీఎస్పీ జితేందర్ రెడ్డి, ట్రైనీ ఐపీఎస్ చేతన్ పండరి, అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఆరుగురు డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, సీఆర్పీఎఫ్, డాగ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు మొత్తంగా 600 మంది బందోబస్తు విధుల్లో పాల్గొన్నారు.

పట్టణమంతా కాంగ్రెస్ జెండాలు, ఫ్లెక్సీలు

మహబూబాబాద్ అర్బన్/మహబూబాబాద్ రూరల్: మానుకోట పట్టణం కాంగ్రెస్ పార్టీ జెండాలు, ఫ్లెక్సీలతో నిండిపోయింది. మానుకోట పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు, అభిమానులు తరలిరావడంతో పట్టణం కిక్కిరిసిపోయింది. మధ్యాహ్నం 12 గంటల వరకు ఈదులపూసపల్లిరోడ్, ఇల్లెందురోడ్, నర్సంపేట బైపాస్ రోడ్, వివేకానంద సెంటర్, ఆర్టీసీ బస్టాండ్, ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణం, పరిసర ప్రాంతాలు, రహదారులు కాంగ్రెస్ శ్రేణులతో నిండిపోయాయి. దీంతో సభా ప్రాంగణంలోకి వెళ్లలేని పలువురు వీవీఐపీ, వీఐపీలు, చాలామంది ప్రజలు బయట రోడ్డుపై ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా సీఎం ప్రసంగాన్ని తిలకించారు. నల్లగొండ కిరణ్, కొమ్మరాజుల వెంకన్న కళాబృందం ఆధ్వర్యంలో జరిగిన ఆటపాటలు అందరిని ఆకట్టుకున్నాయి.

క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిన జెడ్పీటీసీ



కురవి: కురవి జెడ్పీటీసీ సభ్యుడు బండి వెంకటరెడ్డితోపాటు తన అనుచరులు బీఆర్‌ఎస్ పార్టీని వీడి మంత్రి సీతక్క సమక్షంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి నివాసంలో జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగిలి హరిప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

డోర్నకల్: ఎండ తీవ్రతతో అంగన్‌వాడీ కేంద్రాల్లో చంటిపిల్లలు, బాలింతలు, గర్భిణులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని ఐసీడీఎస్ సీడీపీఓ ఎల్లమ్మ ఆదేశించారు. స్థానిక బాపూజీ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన 10 మంది పిల్లలకు పట్టాలు అందించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నీరజారాణి, రమణ, అంగన్‌వాడీ కార్యకర్తలు అన్నమ్మ, శారద, వాణి, సరోజ పాల్గొన్నారు.

జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక



డోర్నకల్: పూణేలో ఈనెల 23 నుంచి జరిగే ఎస్‌జీఎఫ్ఐ అండర్–19 జాతీయస్థాయి రగ్బీ పోటీలకు డోర్నకల్ మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపికయ్యాడు. ఈనెల 23 నుంచి పూణేలో జరిగే అండర్–19 జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సంతోష్‌ను కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణభాను, పీఈడీ గోవర్ధన్, విజయజ్యోతి అభినందించారు.

హామీల అమలులో బీజేపీ విఫలం



కురవి: రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా పనిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎస్‌కె మల్సూర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల రాజు, మలిడి కోటయ్య, నల్లపు సుధాకర్, పిట్టల వెంకన్న, జంగం ఉప్పలయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

హమ్మయ్య నీళ్లు దొరికాయి..



కేసముద్రం: అసలే మండుతున్న ఎండలు.. మరో వైపు ఈ వేసవిలో నీళ్లు దొరకక మూగ జీవులు, పక్షులు అల్లాడుతున్నాయి.. ఈ క్రమంలో దాహంతో ఉన్న ఓ వానరానికి కుళాయి వద్ద నీళ్లతో నిండుగా ఉన్న బకెట్ కనిపించింది. దీంతో హమ్మయ్య నీళ్లు దొరికాయంటూ ఆ బకెట్ వద్దకు చేరుకుని వానరం శుక్రవారం దప్పిక తీర్చుకుంది. ఈ దృశ్యం 'సాక్షి' కెమెరాకు మండల కేంద్రంలో చిక్కింది.

వసతులు కల్పించాలి



దంతాలపల్లి: మండలంలో ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు అన్ని వసతులు కల్పించాలని ఎంపీడీఓ వివేక్‌రామ్ తెలిపారు. శుక్రవారం ఫీల్డ్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున కూలీలను ఉదయమే తీసుకెళ్లి పనులు చేయించాలన్నారు. పనులు జరిగే చోట మంచినీళ్లు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, టెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువులలో మట్టి పనులు జరిగేటప్పుడు, ట్రాక్టర్ల కొరత లేకుండా చూడాలన్నారు. అనంతరం పలు గ్రామాలలో ఉపాధి పనులు, నర్సరీలను పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.

సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు



మట్టి సేకరణ విధానం చూపుతున్న ప్రొఫెసర్

గూడూరు: సేంద్రియ వ్యవసాయంతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని వరంగల్ వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. రాజు అన్నారు. మండలంలోని కొల్లాపురం గ్రామంలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం వరంగల్ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్ చివరి సంవత్సరం విద్యార్థులకు జాతీయ సేవా పథకం కింద ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.రాజు భూసార పరీక్షల ప్రాముఖ్యతపై రైతులకు వివరించారు. మట్టి నమూనాలను సేకరించే విధానాన్ని ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. ఈ సందర్భంగా వర్మి కంపోస్టు, సేంద్రియ వ్యవసాయం లాభాలను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ జె. భార్గవి, అర్చన, రైతులు పాల్గొన్నారు.

దోపిడీ పాలనకు బుద్ధి చెప్పాలి

డోర్నకల్: బీజేపీ దోపిడీ, మతతత్వ పాలనకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి మాలావత్ లింగయ్య తెలిపారు. డోర్నకల్‌లో శుక్రవారం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ల వెంకన్నను ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. నాయకులు పాపయ్య, భాస్కర్, ఉపేందర్, సత్యం, వెంకన్న పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ పుస్తకాల పంపిణీ

నెల్లికుదురు: విద్యార్థులు పెట్టుకున్న టార్గెట్‌పై శ్రద్ధ వహించడం యుక్త వయసులో ఎంతో అవసరమని ఫౌండేషన్ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ సుమన్ సూచించారు. ఇనుగుర్తి మండలంలోని చిన్నముప్పారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్, మిషన్ విద్యా విజ్ఞాన్ ప్రోగ్రాం ప్రాజెక్టు సేవలో భాగంగా పాలిటెక్నిక్ పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రేరణ కెరీర్ గైడెన్స్, ఐఐటీ జేఈఈపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎవరికైన సహకారం కావాలంటే 78927 82387 ఫౌండేషన్ నంబర్‌కు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

'అరూరి'ని మెజార్టీతో గెలిపించాలి



ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

పెద్దవంగర: వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ యాదవ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఓటర్లకు బీజేపీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అరూరి రమేష్ గతంలో ఎమ్మెల్యేగా ప్రజలకు ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. ఎంపీగా గెలిపిస్తే వరంగల్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జలగం ఆనంద్, ఉడుత శ్యామ్, ముద్రబోయిన శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న మోదీ'



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

నెహ్రూసెంటర్: ఎన్నో పోరాటాల ఫలితంగా, మరెందరో త్యాగాల స్ఫూర్తితో నేడు కొనసాగుతున్న ప్రజాస్వామ్య ప్రక్రియను ధ్వంసం చేస్తున్న మోదీ సర్కార్‌ను ఓడించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) కేంద్ర నాయకుడు గోకినపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల ఎన్నికల జనరల్‌బాడీ సమావేశం శుక్రవారం జిల్లా నాయకుడు పూనం ప్రభాకర్, చిర్ర సూరీల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి, రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులను రద్దు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాయం చిన్నచంద్రన్న, గడ్డం సదానందం, కొత్తపల్లి రవి, ముంజంపల్లి వీరన్న, సూర్యం, రాకేష్, నరసింహరావు, వెంకటేశ్వర్లు, రాములు, అశోక్, రాజు, ఈకబిక్షం, కొమరయ్య పాల్గొన్నారు.

సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



గూడూరు: సభకు వెళ్తున్న నాయకులు



మరిపెడ రూరల్‌లో..



కురవి నుంచి..

గూడూరు: జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు మండలం నుంచి భారీగా కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. ద్విచక్ర వాహనాలపై పార్టీ మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్నయాదవ్ ఆధ్వర్యంలో బయలుదేరారు. వారికి జిల్లా నాయకులు మాధవపెద్ది రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, బొల్లికొండ మధుగౌడ్, బీరం శ్రీపాల్ రెడ్డి, అర్రెం వీరస్వామి, ఎడ్ల నరేష్‌రెడ్డి వాహనాలలో తరలించే ఏర్పాట్లు చేశారు.

కురవి: సీఎం రేవంత్ రెడ్డి సభకు కురవి, సీరోలు మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం తరలివెళ్లారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం, కరుణాకర్‌రెడ్డి, ఎర్ర నాగేశ్వర్‌రావు, రాజేందర్‌కుమార్, బండి శ్రీనివాస్, బాలగాని శ్రీనివాస్, అవిరె మోహన్‌రావు, బానోత్ తుకారంనాయక్, దైద భద్రయ్య పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: జన జాతర బహిరంగ సభకు మండలంలోని బీచ్‌రాజ్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జర్పులతండా నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో బయలుదేరి పలు వాహనాల్లో శుక్రవారం తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బానోతు రమేష్‌నాయక్, మాలునాయక్, జర్పుల ఉపేందర్, శ్రీధర్, రవి, జేత్య ఉన్నారు.

మరిపెడ: సీఎం బహిరంగ సభకు మరిపెడ నుంచి ప్రగతి శ్రీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో ఉపేందర్, పాష, ఉపేందర్, లింగయ్య, రమేష్ ఉన్నారు.

బయ్యారం: బహిరంగ సభకు బయ్యారం, గంధంపల్లి–కొత్తపేట, ఉప్పలపాడు, వెంకట్రాంపురం తదితర గ్రామ పంచాయతీల నుంచి ప్రజలు తరలివెళ్లారు.

కేసముద్రం: కేసముద్రం, ఇనుగుర్తి మండలాల మండలాల్లోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలు వాహనాల్లో తరలివెళ్లారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, వెంకన్న, దయాకర్ పాల్గొన్నారు.

జీవన జ్యోతి బీమా యోజన సురక్షలో చేరాలి

గూడూరు: యూనియన్ బ్యాంకులో ఖాతాదారులైన ప్రతీ ఒక్కరు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన సురక్ష ఇన్సూరెన్స్‌లో సభ్యులుగా చేరాలని బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్ అన్నారు. మండల కేంద్రంలోని బ్యాంకు కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన వట్టం వెంకన్న అనే బ్యాంకు ఖాతాదారుడు జీవనజ్యోతి బీమా యోజన సురక్షలో చేరాడన్నారు. ఆయన ఇటీవల సహజ మరణం పొందడంతో వెంకన్న భార్య సత్యమ్మకు రూ.2లక్షల ఇన్సూరెన్స్ డబ్బులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సబ్ మేనేజర్ మనోజ్‌కుమార్ బిజినెస్ కరస్పాండెంట్ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

ఘన నివాళి

కేసముద్రం: మండల కేంద్రంలో ఎంసీపీఐ(యూ) పార్టీ ఆలిండియా కార్యదర్శి మహమ్మద్ గౌస్ వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గౌస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పరామర్శ

చిన్నగూడూరు: మండలంలోని జయ్యారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు గునిగంటి వీరన్న ఇటీవల తాటి చెట్టుపై నుంచి పడి కాలు, చేయి కోల్పోయాడు. మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ శుక్రవారం జయ్యారం గ్రామంలో వీరన్నను పరామర్శించాడు.

సంక్షిప్త సమాచారం

200 రోజుల పనిదినాలు కల్పించాలి

చిన్నగూడూరు: ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పనిదినాలు కల్పించి కనీస వేతనం రూ.400 చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గునిగంటి మోహన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో కూలీలు మనుగడ సాగించడం కష్టతరంగా మారిందన్నారు. కూలీలకు వేతనాలు పెరిగితే వారి బతుకులు మారుతాయన్నారు.

28న ప్రవేశ పరీక్ష

కురవి: ఈనెల 28వ తేదీన సీరోలు మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఆరో తరగతిలో ప్రవేశాల కోసం పరీక్ష నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.చైతన్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులు సంబంధిత వెబ్‌సైట్‌లో హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

కురవి: మండలంలోని అయ్యగారిపల్లి గ్రామ శివారులోని రైస్ మిల్లు సమీపంలో జాతీయ రహదారిపై బైక్ అదుపు తప్పడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామానికి చెందిన అచ్చయ్య అనే వ్యక్తి బైక్‌పై అయ్యగారిపల్లి వైపు వస్తున్నాడు. ఈక్రమంలో బైక్ అదుపుతప్పి రోడ్డు మీద పడిపోయాడు. దీంతో అచ్చయ్యకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే 108లో క్షతగాత్రుడిని మహబూబాబాద్ జనరల్ ఆస్పత్రికి తరలించారు. సకాలంలో 108లో ప్రాథమిక చికిత్స చేసిన ఈఎంటీ దాసరి వెంకన్న, పైలట్ జక్కుల వీరన్నలను అభినందించారు.

సీసీ రోడ్లను నిర్మించాలి

గార్ల: మండలంలోని మద్దివంచ పంచాయతీలో గత అసెంబ్లీ ఎన్నికల ముందు మంజూరైన సీసీరోడ్లను వెంటనే నిర్మించాలని మాజీ సర్పంచ్ కె.బాబురావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ పేరుతో మద్దివంచలో రెండు సీసీ రోడ్లను నిర్మించి మరో రెండు సీసీ రోడ్లను నిర్మించకపోవటం సరికాదన్నారు. ఈ సమావేశంలో నాయకులు గొని భద్రయ్య, గొని మల్లేశం, శ్రీను పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

కురవి: ప్రభుత్వ భూముల్లో పేదలు వేసుకున్న గుడిసెలను క్రమబద్ధీకరించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో గుడిసెవాసుల కాలనీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కరణం రాజన్న, నాయకులు పోగుల శ్రీనివాస్‌గౌడ్, తురక రమేష్, బూర్గుల కృష్ణ పాల్గొన్నారు.


ముదిరాజ్‌లను గుర్తించకపోవడం బాధాకరం

కేసముద్రం: మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగిన సభలో వేదికపైకి ఏ ఒక్క ముదిరాజ్‌లను ఆహ్వానించకపోవడం బాధాకరమని ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి ఎదురుబోయిన సూరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉపాధ్యాయుల సేవలు గొప్పవి

మరిపెడ/మరిపెడ రూరల్: సమాజంలో ఉపాధ్యాయుడి సేవలు ఎప్పటికీ కీర్తింపబడతారని కరీంనగర్, వరంగల్ ఆర్సీ డీఎస్ వెంకన్న అన్నారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని తెలంగాణ సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కావేటి కష్ణకుమార్ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మెదక్ ఆర్సీ కుమార్, రిటైర్డ్ ఆర్సీలు మహేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాంచంద్



మహబూబాబాద్ రూరల్: ఫార్మసిస్టుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని వేమునూరు గ్రామ శివారు రత్యతండాకు చెందిన గుగులోతు రాంచంద్ శుక్రవారం నియామకమయ్యాడు. తెలంగాణ రాష్ట్ర ఫార్మసిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తిని సత్యనారాయణగౌడ్ ఈ మేరకు నియామకపత్రాన్ని ఆయనకు అందజేశారు.

బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు

కురవి: మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజ్) శివారు పెద్దతండా జీపీలో శుక్రవారం గ్రామ దేవత బొడ్రాయి 11వ వార్షికోత్సవ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగులోత్‌వనజాశ్రీరానాయక్, తండా పెద్దలు పాల్గొన్నారు.

సీతారాంనాయక్‌ను గెలిపించాలి

నెల్లికుదురు: బీజేపి ఎంపీ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాంనాయక్ పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీజేపీ జిల్లా నాయకుడు బోగ అనిల్ ఓటర్లను కోరారు. ఇనుగుర్తి మండలంలోని చిన్నముప్పారం గ్రామంలో రామ జెండాలు ఇంటింటికీ అందించి బీజేపీ పోస్టర్లతో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కామినేని బాలరాజు, శ్రీనివాస్, జితేందర్ పాల్గొన్నారు.

ఉచిత క్రికెట్ సమ్మర్ క్యాంపు

మహబూబాబాద్ అర్బన్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో ఉచిత వేసవి సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపును మానుకోట జిల్లా కేంద్రంలో నేడు ప్రారంభిస్తున్నట్లు హెచ్‌సీఏ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అజయ్‌సారథిరెడ్డి శుక్రవారం తెలిపారు. ఆసక్తి గల అండర్ –14, 16, 19 క్రీడాకారులు ఆన్‌లైన్‌లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.హెచ్‌వైక్రికెట్.ఓఆర్‌జీ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 98852 67524, 93983 64687 మెతుకు కుమారస్వామి, తోట వినయ్‌ను సంప్రదించాలన్నారు.

ప్రిన్సిపాల్, వార్డెన్‌పై చర్య తీసుకోవాలి

గూడూరు: మండలంలోని దామరవంచ గిరిజన బాలుర గురుకుల విద్యాలయంలో ఇటీవల జరిగిన విద్యార్థి దాడి సంఘటనలో నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్, వార్డెన్‌పై అధికారులు చర్య తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి మధు డిమాండ్ చేశారు. మండలంలోని దామరవంచ గిరిజన గురుకుల పాఠశాల వద్ద శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నాలుగు రోజుల క్రితం 8వ తరగతి విద్యార్థి తరుణ్‌పై 9వ తరగతి విద్యార్థి దాడికి పాల్పడినట్లు తెలిపారు. సంఘటనలో తరుణ్ తలపై గాయం కావడంతో 4 కుట్లు పడ్డాయని పేర్కొన్నారు. జిల్లా అధికారులు స్పందించి సంఘటన జరిగిన తీరుపై ఆరా తీయాలని కోరారు. బాధ్యులపై చర్య తీసుకోవాలని కోరారు.

అమ్మాపురంలో వైభవంగా 'పారువేట'

తొర్రూరు రూరల్: మండలంలోని అమ్మాపురం గ్రామంలో శ్రీరామనవమి పండుగలో భాగంగా సీతారాముల కల్యాణం పురస్కరించుకొని పారువేట కార్యక్రమాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనేక ఏళ్లుగా సంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా సీతారాముడి కల్యాణం తర్వాత అడవికి వేటకు వెళ్లిన శ్రీరాముడిని తీసుకువచ్చేందుకు అలంకరించిన ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు వెళ్లి మొక్కులు చెల్లించి ఘనంగా స్వాగతం పలికారు.

మతోన్మాదులను అధికారానికి దూరం పెట్టాలి

మరిపెడ: మతోన్మాదులను అధికారానికి దూరం పెట్టాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. బీజేపీని చిత్తుగా ఓడించాలని ఆయన కోరారు. సమావేశంలో మండల అధ్యక్షుడు విజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు లచ్చయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య, పాల్వాయి దుర్గయ్య, గంగుల వెంకటేశ్ పాల్గొన్నారు.